Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 194 | సోమవారం 05 జనవరి 2026 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'భోగాపురం గేమ్‌ఛేంజర్

- ట్రయల్ రన్ విజయవంతం
- కేంద్ర మంత్రి రాంమ్మోహన్ నాయుడు




**విజయనగరం - సూర్య వాస్తవం**

విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డు విమానాశ్రయంలో ఆదివారం నిర్వహించిన వ్యాలిడేషన్ ఫ్లైట్ (టెస్ట్ ఫ్లైట్) ట్రైల్ రన్ విజయ వంతమైంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,

- మిగతా 2లో..

## 2036 ఒలింపిక్స్ నిర్వహణకు గట్టిగా ప్రయత్నిస్తున్నాం



- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం**

భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక

- మిగతా 2లో..

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

- సీఎం చంద్రబాబు నాయుడు
- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం
- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు



**అమరావతి- సూర్య వాస్తవం**

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయ వంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమా నాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్

- మిగతా 2లో..

## దేవుడి మీద ఒట్టు... ఇదే నా కమిట్ మెంట్



- కేసీఆర్ మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదన చేశారన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని వెల్లడి
- తనకు సొంత ప్రాంత ప్రయోజనాల తర్వాతనే పార్టీ అని పేర్కొన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ - సూర్య వాస్తవం**

గోదావరి- ఉబనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రతిపక్షలు చేస్తున్న ఆరోపణలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ఘాటుగా సమాధాన మిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని స్పష్టం చేస్తూ, గత పాలకుల నిర్ణయాలే నేటి వివాదాలకు కారణమని వివరించారు. నీళ్లు ఉ నిజాలు అనే అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు, కృష్ణా జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

గోదావరిలో మిగులు జలాలు

- మిగతా 2లో..

## రాజధాని పరిధిలోని గ్రామాల్లో రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు



- అమరావతి ల్యాండ్ పూలింగ్ రైతులకు మంత్రి నారాయణ భరోసా
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వెల్లడి
- ఐనవోలు గ్రామంలో గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి నారాయణ

2

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

- సీఎం చంద్రబాబు నాయుడు
- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం
- కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు



**అమరావతి- సూర్య వాస్తవం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయల సీమ

- మిగతా 2లో..

## మా పునాది వల్లే ఈ మైలురాయి



- భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్
- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్

2

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం...

- ఆధారాలతో తిప్పికొట్టిన కూటమి ప్రభుత్వం
- 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారమని ప్రభుత్వం వెల్లడి
- రణస్థలం ఘటనలో 7 నిమిషాల్లోనే అంబులెన్స్ చేరిందన్న మంత్రి సత్యకుమార్
- గత ప్రభుత్వ హయాంలోనే 300 అంబులెన్సులు మూలనపడ్డాయని ఆరోపణ
- కడప, ఏలూరులో వాస్తవాలను మీడియాకు చూపిన కూటమి ఎమ్మెల్యేలు
- కొత్త అంబులెన్సులను చూపిస్తూ వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టిన నేతలు

**అమరావతి- సూర్య వాస్తవం**



రాష్ట్రంలో 108 అంబులెన్సుల సేవలకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఘటనను ఉదాహరణగా చూపిస్తూ

## భోగాపురం ఎయిర్ పోర్టుకు
# 2014-19లోనే పనులు ప్రారంభించాం

(మొదటిపేజీ తరువాయి)
అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్య వాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానా శ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## కృష్ణా జలాలపై త్వరలో
# అన్ని విషయాలు మాట్లాడతా

(మొదటిపేజీ తరువాయి)
ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. నా మీద ఉన్న గౌరవంతో చంద్ర బాబు ఆ పనులు ఆపేశారు అని ఆయన సంచనల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# దేవుడి మీద ఒట్టు...
# ఇదే నా కమిట్ మెంట్

(మొదటిపేజీ తరువాయి)
ఉన్నాయని, వాటిని వినియోగించు కోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన చేశారని పేర్కొన్నారు. కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన సమావేశాలకు కేసీఆర్ రెండు సార్లు హాజరయ్యారని గుర్తుచేశారు. కృష్ణా జలాల పంపకాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించి, ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకూ అదే కొనసాగిస్తామని సంతకం చేశారన్నారు. 2020లో వాటా పెంచుకునే అవకాశం వచ్చినా అప్పటి ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు.

నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతనే పార్టీ. అందుకే అప్పట్లో బయటకు వచ్చా. సీఎం కుర్చీలో కూర్చొని తెలంగాణకు అన్యాయం జరిగేలా నేను ఎప్పుడూ ప్రవర్తించను" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర తమదేనని తెలిపారు. ఆ పనులు నిలిపివేస్తేనే చర్చలకు వస్తామని స్పష్టమైన షరతు పెట్టామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిజంగా ఆగిందో లేదో నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసిరారు. "చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలంగాణకు అన్యాయం జరగనివ్వను" అని సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు.

## మా పునాది వల్లే
# ఈ మైలురాయి

**- భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్**
**- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్**
**- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి**
**- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్**

**అమరావతి- సూర్య వాస్తవం**
విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, ‹మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం› అని వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల ప్రాణాలకు
# రక్షణ ఏది-కౌన్సిలర్ పాలేటి నాగార్జున

**నాయుడుపేట -సూర్య వాస్తవం :** నాయుడుపేట పట్టణం 2వ వార్డులోని యన్ యస్ ఆర్‌కాలనీ వద్ద రైల్వే గేట్ దాటుతూ ఒకరు మరణించారు. ఈరోజు కౌన్సిలర్ నాగార్జున కాలనీవాసులతో కలిసి కాలనీ వద్ద ఉన్న రైల్వే గేటు ను సందర్శించారు.. అక్కడ రైల్వే అండర్ పాస్ కోసం కౌన్సిలర్ నాగార్జున తో పాటు గ్రామస్తులు పలుమార్లు అధికారులకు నాయకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు కాలేదు.

నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య రైల్వే అధికారులతో మాట్లాడి గేటు మూసివేయకుండా నిలిపామన్నారు. కానీ ఇటీవల గేటు మూసివేయడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున రైల్వే అధికారులు తొందరగా అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి కాలనీ వాసుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కౌన్సిలర్ నాగార్జున ఆవేదన వెలిబుచ్చారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి
# 'భోగాపురం గేమ్‌ఛేంజర్




(మొదటిపేజీ తరువాయి)
విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు, పలువురు పౌర విమానయాన శాఖ అధికారులు ఢిల్లీ నుంచి నేరుగా ఎయిర్ ఇండియా విమానంలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఇక్కడి రన్‌వేపై ఈ విమానం విజయవంతంగా ల్యాండ్ కావడంతో విక్టరీ సింబల్ చూపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ భోగాపురంలోని అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డు విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనుందన్నారు. ఇది చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఫ్లైట్‌లో పైలట్ చేసిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వాగతం' అనే ప్రకటనతో భావోద్వేగానికి గురయ్యానని, ఇది ఎంతో గర్వకారణమని తెలిపారు. టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అనేది కీలక పనులన్నీ పూర్తి దశకు చేరుకున్నాయనడానికి సూచనని పేర్కొన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం ఈ విమాన ప్రయాణం విజయవంతం కావడంతో విమానాశ్రయ రన్‌వే, సిగల్ వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లన్నీ పక్కాగా ఉన్నాయని స్పష్టమైందని తెలిపారు. గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకొచ్చామన్నారు. ఈ విమానాశ్రయం వల్ల విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకు అంతర్జాతీయ కనెక్టివిటీ, ఉద్యోగావకాశాలు, వాణిజ్యం, కార్గో, టూరిజం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో భోగాపురం ప్రాంతం కూడా ప్రపంచ స్థాయి అభివృద్ధి కేంద్రంగా మారుతుందన్నారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ), ఏరో ఇండిస్టీస్ కోసం 500 ఎకరాలు కేటాయించామని, యువతకు నైపుణ్యం, శిక్షణ అందించే ఎయిరో ఎడ్యుసిటీ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి విశాఖ, విజయనగరం నుంచి రోడ్ల కనెక్టివిటీ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించామని, ఇప్పటికే టెండర్లు పిలిచామని చెప్పారు. వచ్చే మే లేదా జూన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.

ంం ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు లోకం మాధవి, పి.అదితి విజయలక్ష్మి, గంటా శ్రీనివాసరావు, గొండు శంకర్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఎస్.దామోదర్, జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జిఎంఆర్ గ్రూప్ ఎయిర్‌పోర్టు బిజినెస్ చైర్మన్ జిబిఎస్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.ప్రభాకరరావు, డిజిసిఎం, ఎఎఐ, ఎల్‌అండ్‌టి అధికారులు పాల్గొన్నారు.

# 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం...

(మొదటిపేజీ తరువాయి)
చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది. ఈ ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రణస్థలం ఘటనలో ఉదయం 08:05 గంటలకు కాల్ వస్తే.. 08:07 నిమిషాలకు అంబులెన్సుకు విషయం తెలియచేశారని... వెంటనే బయలుదేరిన అంబులెన్స్ ఘటనా స్థలానికి 08:14 చేరుకుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 23 నిమిషాల్లోపు చేరుకోవాల్సి ఉండగా, అంతకంటే చాలా వేగంగా అంబులెన్స్ స్పందించిందని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, అంబులెన్స్ ఆలస్యమైందని వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా అభూత కల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనే 108 వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే సుమారు 300 అంబులెన్సులు రోడ్లపైన, ఆసుపత్రుల్లో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. తమకు చెందిన అరబిందో కంపెనీకి ఏడేళ్ల పాటు 104, 108 టెండర్లను కట్టబెట్టి, అసలైన తయారీ సంస్థతో నిర్వహణ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రజల ముందుంచారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, రిమ్స్ ఆసుపఅబశ్రీశ్రీత్రి ప్రాంగణంలో గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన అంబులెన్సులను మీడియాకు చూపించారు. కొత్త ప్రభుత్వం కడపకు 6 కొత్త అంబులెన్సులను కేటాయించిందని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా జిల్లా ఆసుపఅబశ్రీశ్రీత్రిలో కొత్తగా వచ్చిన 6 అత్యాధునిక అంబులెన్సులను చూపిస్తూ, వైసీపీకి విమర్శించేందుకు ఏ అంశం లేక తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. మొత్తం మీద, వైసీపీ ఆరోపణలను కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఆధారాలతో తిప్పికొడుతున్నారు.

## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తలారి పెద్దయ్య



**అనంతపురం - సూర్య వాస్తవం**
ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్, అనంతపురం 14 వ బెటాలియన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ అనంతపురం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ దివాకర్ బాబుతో కలిసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## 2036 ఒలింపిక్స్ నిర్వహణకు
# గట్టిగా ప్రయత్నిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)
వ్యాఖ్యలు చేశారు.

2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. ঃటీమ్ ఫస్ట్ঃ అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటు న్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించ నున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## రాజధాని పరిధిలోని గ్రామాల్లో
# రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు

- **అమరావతి ల్యాండ్ పూలింగ్ రైతులకు మంత్రి నారాయణ భరోసా**
- **ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వెల్లడి**
- **ఐనవోలు గ్రామంలో గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి నారాయణ**

**అమరావతి- సూర్య వాస్తవం**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీప గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుం టోందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో సుమారు రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని వెల్లడించారు. రాజధాని నిర్మాణంతో పాటు గ్రామాల అభివృద్ధికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలల్లోగా రాజధాని పరిధిలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ల్యాండ్ పూలింగ్ సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాజధాని గ్రామం ఐనవోలులో మంత్రి నారాయణ పర్యటించారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి గ్రామసభలో పాల్గొని గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసు కున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పురోగతిని గ్రామస్థులకు మంత్రి వివరించారు. గ్రామాల్లో ఉన్న ఇతర అవసరాలను కూడా అడిగి తెలుసుకుంటున్నామని, ప్రజలు కోరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఒక్కో గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తున్నామనేది మంత్రి నారాయణ వివరించారు.

## ముస్లింల రాజకీయ, సామాజిక ఎదుగుదలకు చారిత్రాత్మక కృషి చేసిన అనంత వెంకటరామిరెడ్డి

### - వైసీపీ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబిబుల్లా



**అనంతపురం – సూర్య వాస్తవం:** పార్టీ కోసం పనిచేసిన ముస్లిం మైనారిటీలకు జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయ సామాజిక ఎదుగుదలకు చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక నాయకుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబిబుల్లా పత్రికా సమా వేశంలో పేర్కొన్నారు. ముస్లింలకు తగిన ప్రాధాన్యత కల్పించడం లో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని వారు పేర్కొన్నారు. గతంలో అనేకమంది ముస్లిం నాయకులకు కీలక పదవులు దక్కేలా ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు గుర్తుచేశారు. రషీద్ అహమ్మద్ ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మున్సిపల్ కార్పొరేటర్గా అవకాశం కల్పించారు. చర్మాల సిలర్ బాషాని జిల్లా ఆర్.టి.ఏ సభ్యుడిగా నియామకం అదేవిధంగా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ముస్లిం మహిళ మూర్షిదా బేగం ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు టికెట్ ఇప్పించిన ఘనత ఆయనదే. అదేవిధంగా కె.రిజ్వాన్‌కి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా పదవి ఇప్పించిన ఘనత, కార్పొరేషన్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 10 మంది ముస్లిం మైనారిటీలకు కార్పొరేటర్లుగా ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి, వారి గెలుపునకు కృషి చేశారు. అదే విధంగా ఒక ముస్లిం మైనార్టీ అయిన వాసీమ్ సలీంని అనంతపురం మొదటి మున్సిపల్ మేయర్‌గా ఎన్నక అలాగే మార్కెట్ చరిత్రలో మొదటి సారిగా ఒక మైనార్టీ అయిన ఏ.ఫయాజ్‌ని మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియామకానికి కృషి చేసిన ఘనత ఒక్క అనంత వెంకటరామిరెడ్డి గారిదే అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అనేక మంది ముస్లిం మైనార్టీ లకు అదేవిధంగా ఇతర సామజిక వర్గాలకు అనేక ఉన్నత పార్టీ పదవులు, ఇతర ప్రభుత్వ నామినేటెడ్ పదవులను ఇప్పించి సామజిక న్యాయం పాటించిన ఘనత అనంత వేంకట రామిరెడ్డి గారిదే జిల్లా లో ఉన్న అనేక ముస్లిం సంస్థల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఎంపీ మరియు ఎమ్మెల్యే నిదులు ఇప్పించిన ఘనత వెంకట రామిరెడ్డిది. పార్టీలో సామాజిక సమీకరణ కారణంగా కొందరికి వెంటనే పదవులు రాకపోవచ్చు పదవులు రాలేదని అనంత వెంకటరామిరెడ్డి పై విమర్శలు చేస్తున్న నాయకులు తెలుగుదేశం పార్టీ లో ముస్లిం నాయకులకు ఆ పార్టీలో ముస్లింల కు జరుగుతున్న న్యాయం గురించి ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని హాబిబుల్లా హితవు పలికారు. మైనార్టీల సంక్షమం కోసం నిరంతరం తపించే నాయకుడు అనంత వెంకటరామిరెడ్డి కి ముస్లిం సమాజం ఎప్పుడూ వారి వెన్నంటే ఉంటుందని బాకే హాబిబుల్లా పేర్కొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### - ఈనెల 5వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
### - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం-సూర్య వాస్తవం:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగి ంచుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

- అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 5వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**

- ఈనెల 5వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిజాయతీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్

### - అభినందించిన కదిరి డిపో ఇన్‌చార్జి మేనేజర్ రామకృష్ణ



**కదిరి-సూర్య వాస్తవం:** కదిరి ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ పులి శ్రీనివాసులు, డ్రైవర్ ఎస్.ఆర్.శేఖర్ విధి నిర్వహణలో తమ నిజాయతీ చాటుకున్నారు. కదిరి డిపోకు చెందిన కదిరి- అనంతపురం మధ్య తిరిగే ఎక్స్ ప్రెస్ బస్సు చివరి సింగిల్(ఇన్ కమింగ్ సర్వీస్) లో అనంతపురం నుంచి కదిరికి బయలుదేరింది. బస్సు కదిరి చేరుకోగానే బస్టాండ్ లో ప్రయాణికులను దింపేసి బస్సును గ్యారేజ్ లోకి తీసుకెళ్లారు. అక్కడ సెక్యూరిటీ బ్రాంచ్ దగ్గర బస్సును పరిశీలించగా చివరి సీటులో ఒక బ్యాగు కనిపించింది. వాటిని పరిశీలించగా అందులో విలువైన వస్తువులుండడం గమనించారు. ఒక ఐఫోన్, ఇంకొక ఆండ్రాయిడ్ ఫోన్, దుస్తులు ఉన్నట్లు గుర్తించి ఎస్.ఆర్.లో నమోదు చేయిస్తుండగా సదరు ప్రయాణికుడు అక్కడికి చేరుకున్నాడు. బ్యాగులో ఏమేం ఉన్నాయో తెలియజేయడంతో డిపో ఇంచార్జ్ మేనేజర్ రామకృష్ణ, ఆర్టీసీ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బాధితుడికి బ్యాగు అందజేశారు. కండక్టర్ శ్రీనివాసులు, డ్రైవర్ శేఖర్ ను డిపో మేనేజర్ అభినందించారు. సిబ్బందితో పాటు డీఎంకు సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడింది

### - యుటిఎఫ్ ఆధ్వర్యంలో వైభవంగా సావిత్రిబాయి పూలే జయంతి



**కదిరి – సూర్య వాస్తవం :** విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా బహుద్దిన్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక తాయి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో, సిమ్స్ హాస్పిటల్ కదిరి వారి సహకారంతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా, సిమ్స్ హాస్పిటల్ ఎండి బి నిసార్ యాసిన్ ఖాన్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ మరియు కదిరి పరిసర మండలాల విద్యాశాఖ అధికారులు లలితమ్మ,చెన్నక్రిష్ణ, తిరుపాల్ నాయక్, జిలాన్, కృష్ణ నాయక్, వేమనారాయణ, సురేష్, రమణ, ఓబుల్ రెడ్డి, చెన్నకేశవ కుమార్, యుటిఎఫ్ కదిరి గౌరవాధ్యక్షురాలు షమీం హాజర య్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త కవయిత్రి సామాజిక న్యాయం కోసం పోరాడిన మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.తన భర్త జ్యోతిబాపూలే తో కలిసి స్త్రీలు, అణగారిన వర్గాల, విద్య కోసం అలుపెరిగిన పోరాటం చేశారని, మొదటి మహిళ పాఠశాలను స్థాపించి, కుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, వితంతు, పునర్వివాహాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించారన్నారు. కావున ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో ఉండేటట్లు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కదిరి ప్రాంతంలోని 10 మండలాలకు చెందిన 33 మంది మహిళ ఉపాధ్యాయులకు శాలువ, పూలమాల, జ్ఞాపిక మరియు ప్రమాణ పత్రం అందజేసి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసిన్ ఖాన్ చిన్న వయసు లోనే గొప్ప కార్యక్రమాలు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. యువత డబ్బు సంపాదన ధ్యేయంగా కాకుండా సేవా కార్యక్రమాల్లో యాసీన్ ను చూసి స్ఫూర్తి పొందాలని తెలియజేశారు. ఈ సన్మా నంతో మాపై మరింత బాధ్యత పెంచాలని సన్మాన గ్రహీతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహలో భాగంగా విద్యతో పాటు విద్యారంగా పరిరక్షణ కోసం మరియు సామా జిక స్పృహలో భాగంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నదని. పోరాటాలే కాక విద్యా వ్యవస్థలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు మైనొద్దిన్, మధుసూదన్, తాహిర్, సునీల్ కుమార్వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పది మండలాల చెందిన యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు మరియు వారి బంధు మిత్రులు పాల్గొన్నారు.నాగరత్న సి. తులసి దేవి డి. ఆర్. కృష్ణ వేణి పీ. నీలొఫర్ బాను,ఇంజేటి పద్మజ,రాజకుమారి, బి. రేణుక బాయి,కే. నజ్‌హత్ కౌసర్,షేక్ ఇర్ఫాన్ బాను, ఎస్. లలిత,దాసెట్టి గిరిజమ్మ కే. వెంకటలక్ష్మి,పీ. సీతా రత్నం, ఈ. ప్రసన్న కుమారి,కే. హరిత జె. మాధవి,ఎం. అరుణమ్మ దేరంగుల హేమలత,కే. నాగమణి ఎం. సుజన, చిలకమ్మ బుడగల పోలె హేమలత,పీ. పద్మావతి పీ. సుకన్య,మాటం పరిమళ బి.కవిత, ఏ.పి.పి. లక్ష్మి కుమారి ఎం.వి.జె. అరుణ శ్రీ ఉపాధ్యాయినీలు



## మెట్టు గోవింద రెడ్డిపై దాడి చేయడం దుర్మార్గ చర్య

- ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు
- అధికార దర్పంతో వైసీపీ నాయకులపై దుర్భాషలాడటం... టీడీపీకి చేతకానితనం
- ప్రతిపక్ష నాయకులు గొంతు నొక్కుతున్న టీడీపీ - అధికార బలంతో అక్రమాలకు పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారు... - కాంగ్రెస్ ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి



**రాయదుర్గం – సూర్య వాస్తవం:** బొమ్మనహాళ్ మండలంలో ఉన్న 16 మంది ఎంపీటీసీలు స్థానాలలో వైయస్సార్సీపి తరఫున గెలిచిన 15 మంది ఉన్నారు కాబట్టి అక్కడ 11 మంది ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ క్యాండిడేట్ కి ఎంపీపీగా సపోర్ట్ చేయడం నచ్చని బొమ్మనహాల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ మెట్టు గోవిందరెడ్డి మరియు ఇతర వైఎస్ఆర్సిపి నాయకులను దుర్భాషలాడుతూ వారిపై దాడి చేయడం పిరికిపంద చర్యని ఏదైనా సమస్యలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప వ్యక్తిగతంగా దాడులు చేయడం హర్షించదగ్గ పరిణామం కాదని ఇకపైనైనా స్థానిక పోలీసులు దాడి చేసిన తెలుగుదేశం గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ ప్రతిపక్షల గొంతు నొక్కేయాలన్న తెలుగుదేశం పార్టీ ప్లాన్లో భాగంగానే జరిగినట్టు తెలుస్తోందని వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని కూటమి నేతలు ఇకపైనైనా విచక్షణతో బాధ్యతతో మెలగాలని ఆయన సూచించారు.

**తెలుగుదేశం పార్టీ వారు చేసిన దాడి ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే విధంగా ఉంది : రాయదుర్గం నియోజకవర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి**

అలాగే మాజీ తెలుగుదేశం పార్టీ నేత అయిన మెట్టు గోవిందరెడ్డి గారికి ఈరోజు ప్రజాస్వామ్యం మరియు నీతి నిజాయితీ గుర్తొచ్చిందని, చెప్పేవి శ్రీరంగనీతులు చేసేవి చెత్త పనులు అన్నట్టు మెట్టు గోవింద రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని. బొమ్మనహాళు మండల ప్రజాపరిషత్తులో వైసీపీకి సభ్యుల మెజారిటీ ఉన్నప్పటికీ అనైతికంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎంపీపీ పదవిని కైవసం చేసుకోవడానికి టిడిపి ప్రయత్నం చేస్తుందని అలా చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అంటూ ప్రజాస్వామ్యం గురించి ప్రజాస్వామ్య విలువల గురించి మెట్టు గోవింద రెడ్డి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని స్థానిక సంస్థలలో పూర్తిస్థాయి మెజారిటీ ఉన్నప్పటికిని తన ధన బలంతో కుట్ర కుతంత్రాలతో కాంగ్రెస్ పార్టీలోనే విభేదాలు సృష్టించి తాడిపత్రికి సంబంధించిన ఎంపీటీసీలు జడ్పీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్లను హెూల్సేల్ గా కొని ఎమ్మెల్సీగా అడ్డదారిలో గెలిచి తను ఏదో అద్భుతాలు సాధించినట్లు తాను సత్య హరిశ్చంద్రుడని తనకు ఇతర పార్టీ వారు కూడా ఓటు వేసినట్టు బిల్డప్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయి మెజారిటీ ఉన్నప్పటికీని, మెట్టు గోవిందరెడ్డి గారి ధన బలం వలన అతని కుట్ర కుతంత్రాల వల్ల అప్పుడు 2011 లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన మా అన్నగారైనా పాటీల్ వేణుగోపాల రెడ్డి గారు ఓటమి పాలు కావడం జరిగింది. ప్రజా స్వామ్యానికి విలువ నిచ్చే పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు అని నేను నమ్ముతున్నాను అని గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు శాశ్వత నిధి

### - ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం– సూర్య వాస్తవం:** ఆపద సమయంలో పార్టీకి అండగా నిలిచి వీరోచితంగా పోరాడిన పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఎన్ని దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెట్టినా వేటికి బెదరక విరోచితంగా పోరాడారని కొనియాడారు. పార్టీ కోసం పని చేయాలన్న కసి, తపన, తెగువ వల్లే గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అఖండ మెజారిటీ సాధించగలిగాయన్నారు. ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గంలో సైనికులా పోరాడి విజయానికి కృషి చేశారని అభినందించారు. పార్టీ కోసం ఎప్పటి నుంచో క్రియాశీలకగా పనిచేస్తున్న వారి




రుణం తీర్చుకోలేనిదన్నారు. అధికారంలోకి రావడానికి పనిచేసిన వారందరినీ తప్పక పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు ఇబ్బందులు పడుతున్న అనేకమంది కార్యకర్తలకు వ్యక్తిగతంగా కొంతవరకు సాయం చేస్తూ. అయితే ఇది చాలదని, చేయాల్సింది చాలా ఉందన్నారు. పార్టీకి పనిచేసే ఇబ్బందులు పడుతున్న కార్యకర్తను ఆదుకోదానికి శాశ్వత ప్రతిపాదికన కార్యకర్తల సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని ఉందన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. పార్టీకి సేవ చేసిన వారిని ఏనాడు పార్టీ, తాను మర్చిపోమని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 96508 గృహాలు ఉండగా 93115 ఇండ్లకు నేరుగా పార్టీ కార్యకర్తలు వెళ్లి సుపరిపాలన గురించి తెలియజేయడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ప్రభుత్వ పాలన గురించి మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసిన 109 మంది ఉత్తమ కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయా కార్యకర్తల కుటుంబ గౌరవాన్ని ప్రశంసా పత్రాలు పెంచుతాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీ చేసిన ఇన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించేలా కలసి పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, క్లస్టరుల ఉప్పర ఆనంద రాజు,పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, సిద్ధప్ప, లాలేప్ప ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతంపై దృష్టి సావించండి

**- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి**

**- రైతుల సమస్యలపై సతీష్ రెడ్డితో చర్చించిన మాడిశెట్టి శివ**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో వైకాపా పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లె లోని సతీష్ రెడ్డి స్వగృహంలో ఎర్రగుంట్ల కు చెందిన వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు పడుతున్న ఇబ్బందులపై వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేదన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందని సతీష్ రెడ్డి అన్నారు. పేద ప్రజలకు సంక్షమ పథకాలను అందించే వాటిలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకొని వెళ్లే విధంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న వైసీపీ నేతలు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని పథకాలు ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వంతో ఇబ్బందులు పడుతున్న ఆయా రంగాల ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. జగన్మోహన్ రెడ్డికి రోజు రోజుకు ప్రజా ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగట్టే విధంగా వైకాపా నేతలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## భవన కార్మికుల సంఘం క్యాలెండర్‌ను, డైరీని ఆవిష్కరించిన అంజుగుట్టు రఘునాథరెడ్డి





**వేంపల్లి – సూర్య వాసవం:** ఆదివారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కడప జిల్లా భవన కార్మికుల సంఘం క్యాలెండర్ ను,డైరీ ని వేంపల్లి పరిశీలికుడు అంజిగుట్టు రఘునాథరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ క్యాలెండరు డైరీ ప్రస్తుత కాలంలో ప్రతి మనిషికి నిత్యవసరాలు అయ్యాయని అన్నారు. కడప జిల్లా భవన కార్మికుల సంఘం క్యాలెండర్ ను డైరీని అవసరమైన సమాచారంతో జిల్లా ప్రజలకు అందించడం హర్షనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు బళ్లాలపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు కిట్టయ్య, శీను, షేక్ బాబు, ఫక్రుద్దీన్, బాలాజీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## తొగట వీర క్షత్రియులు ఐక్యతతో ముందుకు సాగాలి

**- శ్రీ దివ్యజ్ఞానానందగిరి స్వామి**

**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం :** తొగట వీర క్షత్రియ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగి పరస్పరం సహకరించు కుంటూ అభివృద్ధి పథంలో పయనించాలని తొగటవీర క్షత్రియ కులగురువులు శ్రీ దివ్యజ్ఞా నానందగిరి స్వామీ ఉద్ఘాటించారు. ఆదివారం నరసన్న పల్లె గ్రామంలో స్వామివారు పర్యటించారు. గ్రామస్తులు స్వామి వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించాలని, తమ పిల్లలను బాగా చదివించుకొని అభివృద్ధి పథంలో పయనించి పేదరికంను జయించాలన్నారు. శ్రీ చౌడేశ్వరి దేవి కృపా కటాక్షముల వల్లే ఈ ప్రపంచం సు విశాల సంపన్నంగా విరాజిల్లుతోందని ప్రతి ఒక్కరూ శ్రీ చౌడేశ్వరి మాతను నిత్యం పూజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండి సుబ్బరాజా, బండి సుబ్బయ్య, రబ్బ చెన్నయ్య, మోతుక్కారు గురయ్య, సుబ్బరాయుడు, వెంకటరమణ, గురు స్వామి, ఆదినారాయణ, పెద్ద బ్రహ్మయ్య, చిన్న చెన్నయ్యతో సహా అధిక సంఖ్యలో మహిళలు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శతవసంతాల వేడుకలను జయప్రదం చేయాలి

**- కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాల్లో మరింతగా ముందుకు వెళ్లాలి**

**- శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ కాలవ శ్రీనివాసులు**

**- భారతదేశ శ్రమజీవుల సమరశంఖం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ప్రస్థానం**






**రాయదుర్గం – సూర్య వాస్తవం:** రాయదుర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ. కమ్యూ నిస్టుల అగ్ర నాయకులు తమ ఆస్తిని సైతం పేద ప్రజలకు పంచి గొప్ప సంఘసంస్కర్తలు తాను మొట్టమొదటిసారిగా ఎంపిగా గెలుపొందినప్పుడు సిపిఐ జాతీయ కార్యదర్శి సుర వరం సుధాకర్ తనను పిలిచి మొట్టమొదటిసారిగా ఢిల్లీలో భోజ నం పెట్టారని గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడు కూడా వారి సమస్యల కంటే ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకురావడంలో ఎప్పుడూ ముందుంటారని. కీర్తించారు. నేను ఇప్పుడు కూడా కమ్యూనిస్టులతో కలవ డానికి మాట్లాడటానికి ఉత్సాహంగా ఉంటానని వారు చెప్పే సమస్యలను తీర్చడానికి తన కృషి చేస్తానని రాయదుర్గం పట్టణంలో శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా నిర్వ హించిన ర్యాలీ రాయదుర్గం సిపిఐ కార్యాలయం కి విచ్చేసిన సందర్బంగా తెలియజేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించినట్లుగా ప్రకటించిన భారత కమ్యూ నిస్టు పార్టీకి 2025, డిసెంబర్ 26కు వందేళ్ళు నిండుతున్నాయి. రష్యాలో లెనిన్ నాయకత్వంలో 1917లో జరిగిన అక్టోబర్ మహావిప్లవ ప్రభావంతో ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టు సిద్ధాంతంపై చర్చలు ప్రారంభ మయ్యాయి. వివిధ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు రూపుది ద్దుకున్నాయి. విద్యా, ఉపాధుల కోసం భారత్ నుండి వివిధ దేశాలకు వెళ్ళిన అనేకమంది యువకులు నాడు కమ్యూనిస్టు ఉద్యమంపట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటు చేశారు. మన దేశంలోనూ బ్రిటీష్ వలస పాలకుల నిర్బంధాల నడుమ అప్పటికే ఉన్న వివిధ విప్లకారుల గ్రూపులు స్వాతంత్ర్యం కోసం వివిధ రూపాలలో పోరా డుతున్నారు. వారిని సైతం రష్యన్ విప్లవం ఆకర్షి ంచింది.




అలానే అప్పుడప్పుడే పురుడు పోసుకుంటున్న కార్మికవర్గం బొంబాయి, కలకత్తా, మద్రాస్, కాన్పూర్ వంటి ప్రాంతాలలో సంఘటితం కావటంతోపాటు కార్మికవర్గ రాజ్యం పట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటుచేశారు. ఆ గ్రూపులన్నీ కలిసి 1925, డిసెంబర్ 25, 26 తేదీలలో కాన్పూర్లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) పేరుతో దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించాయి. ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సోషలిస్టు సమాజ లక్ష్యంగా పార్టీ కార్యక్రమాన్ని ప్రకటించారు. వందేళు ్ళగా భారత శ్రామిక ప్రజల ఆశాదీపంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) వెలుగ ొందుతోంది. ఈ దేశ ప్రజలను అణచివేసి, సంప దలను తమ దేశానికి తరలించుకుపోతున్న బ్రిటీష్ పాల కులు కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటును సహించ లేకపోయారు. పసిగుడ్డుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీని నిర్మూలించాలని కాన్పూర్, మీరట్, పెషావర్ వంటి కుట్రకేసులు బనాయించి రాజద్రోహ నేరం క్రింద ప్రముఖ నేతలందరినీ జైళ్ళలో కుక్కారు. సంవత్సరాల తరబడి నిర్బంధించారు. నాయకులు జైళ్ళలో ఉన్నా, కమ్యూనిస్టు భావజాలం దేశమంతటా విస్తరించింది. ముఖ్యంగా కార్మికులు, రైతులు, యువకులు, కమ్యూనిస్టు ఉద్యమంవైపు ఆకర్షితులై రహస్యంగానే పార్టీ నిర్మాణాన్ని, ప్రజా ఉద్యమాలను వేరు వేరు పేర్లతో కొనసాగించారు.భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గొప్ప విప్లవకారులను రూపొం దించిన గదర్ పార్టీ 1913లో అమెరికాలో ప్రారంభ మయ్యింది. ఆయుధాలను సేకరించి బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటుకు ప్రయత్నించిన అనేకమంది విప్లవకారులను బ్రిటీష్ పాలకులు కుట్రకేసులు పెట్టి ఉరితీశారు. మరి కొంతమందిని జైళ్ళలో సంవత్సరాలపాటు నిర్బంధించారు. అటువంటి వారు విడుదలై తరువాత కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీల పాత్ర వహించారు. అట్టివారిలో తెలుగువారైన దర్శి చెంచయ్యగారు కూడా ఉన్నారు. అలానే హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీని ఏర్పాటుచేసిన చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్ల సహచరులు వారి మరణానంతరం అనేకమంది భారత కమ్యూనిస్టు పార్టీలోనే చేరారు. వారిలో కామ్రేడ్ అజయ్ ఘోష్ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. శివవర్మ, సోహన్ సింగ్ జోష్, విజయ్కుమార్ సిన్హా, జి, అధికారి వంటి సుప్రసిద్ధ విప్లవకారులు, కల్పనాదత్తు, అరుణా అసఫ్ అలీ వంటి సుప్రసిద్ధ విప్లవ కారిణులు కమ్యూనిస్టు ఉద్యమంలో గొప్ప పాత్రను నిర్వర్తించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప. ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా సమైక్య అనంతపురం జిల్లా కార్యదర్శి పద్మావతి సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఉరవకొండ తాలూక సహాయక కార్యదర్శి సుల్తాన్ సహాయక కార్యదర్శి గౌస్ పీర ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోట్రేష్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు రైతు సంఘం జిల్లా ఉపా అధ్యక్షులు శర్మస్ రైతు సంఘ తాలూక కార్యదర్శి తీపేస్వామి సిపిఐ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య నాయకులు బషీర్, ఉమేష్ కుమార్, నాగయ్యా, తేజ, దినకర్, వెంకీ, తిమ్మప్ప, పద్మ, లలితిమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాటు

**- 144 సెక్షన్ అమలు చేస్తాం...**

**- పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ దూరంలో ఉండాలి**

**- పోలింగ్ సెంటర్లకు ఎంపీటీసీలు ఐడి కార్డులు తప్పనిసరి**

**- డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీసులు**

**- జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గట్టి బందోబస్తు నిర్వహించాం: డీఎస్పీ రవిబాబు**





**రాయదుర్గం – సూర్య వాస్తవం :** రాయ దుర్గం నియోజకవర్గం, బొమ్మనహాల మండలం ఎంపీపీ ఎన్నికలకు డీఎస్పీ రవిబాబు పటిష్ట భద్రత నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలు పరిచమని, రేపు ఎంపీపీ ఎన్నిక 5/1/26 తేదీన జరిగే పోలింగ్ కేంద్రానికి దాదాపుగా వంద మీటర్ల దూరంలో ఉండాలని, పోలింగ్ సెంటర్లో కు ఎంపీటీసీలు ఐడి కార్డులు తప్పనిసరిగా తీసు కోరావాలని డిఎస్పి రవిబాబు పేర్కొన్నారు. పోలీస్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట ్టపరమైన చర్యలు చేపడతామని, పోలింగ్ సెంటర్ వద్ద డ్రోన్ కెమెరాలు,సీసీ కెమెరాలు, పోలీస్ అబ్జర్వర్సు ఉంటారని డిఎస్పీ పేర్కొన్నారు. దాదాపుగా కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో ఆరు మంది సీఐలు, పదిమంది ఎస్ఐలు, 60 మంది పోలీసులు, 20 మంది స్పెషల్ పార్టీ పోలీసులు పదిమంది, మహిళా పోలీసులతో డీఎస్పీ రవిబాబు గట్టి బందోబస్తు నిర్వహించారు.ంపు జరిగే ఎంపీపీ ఎన్నికలకు ఇరు పార్టీ నాయకులు పోలీస్ నిబం ధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని డీఎస్పీ రవిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 7న మానవత సమావేశం

**- వేంపల్లె శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**

**వేంపల్లె – సూర్య వాస్తవం :** ఈనెల 7వ తేదిన మానవత మాసాంతర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈ సమావేశానికి మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. మాన వత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, పురోగతిపై చర్చించనున్నారు. అలాగే చక్రాయ పేట మండలం శాఖను ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో బాడి ఫ్రీజర్‌ని వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు మానవత కుటుంబ సభ్యులు తప్పనిసరి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటలకు మాసాంతర సమావేశం ప్రారంభం అవుతుందన్నారు.

## ఓవరాల్ ఛాంపియన్‌గా లయోలా పాలిటెక్నిక్ విద్యార్థులు



**పులివెందుల – సూర్య వాస్తవం :** జమ్మలమడుగు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్‌లో పులివెందుల పాలిటెక్నిక్ విద్యార్థులు ఓవరాల్‌గా రాణించారు. క్రీడ విభాగానికి సంబంధించి 100, 400, 800 మీటర్లలో మొదటి బహుమతి, లాంగ్ జంపులో మొదటి బహుమతి మరియు షార్ట్ పుట్‌లో మొదటి బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా వాలీబాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ తదితర ఆటలలో మొదటి బహుమతి గెలుచుకొని ఓవరాల్‌గా క్రీడా విభాగం నందు మొత్తం 104 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బ్రిట్టో మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడం పట్ల గంగాధర్ రెడ్డి కృషిని అభినందించారు.

## రాష్ట్రానికి, రాయలసీమకు చంద్రబాబు మరణశాసనం

**- రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి**



**కడప – సూర్య వాస్తవం :** రాయలసీమ ప్రాంతాన్ని ఎడారి చేసేందుకు ఆయన రహస్య ఒప్పందం బట్టబయలైందని, తెలంగాణ సీఎం కోరగానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆపే శారని, రాష్ట్రాన్ని, రాయలసీమ ప్రాంతాన్ని చంద్రబాబు దారుణంగా దెబ్బతీసి మరణశాసనం లిఖించారని ఃసీమః ప్రాంతాన్ని ఎడారి చేసేం దుకు, చంద్రబాబు చేసుకున్న రహస్య ఒప్పందం బట్టబయలైందని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను చంద్రబాబు బలిపెట్టారని మండిపడ్డారు. నేను కోరినందువల్లే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆపేశారని, చంద్రబాబుతో జరిగిన ఏకాంత సమా వేశంలో నేను కోరగానే ఆయన ఒప్పు కున్నారు. అందుకే రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోయాయి. కావాలంటే నిజ నిర్ధారణ కమిటీ కూడా వెళ్లి చూసుకోవచ్చు అంటూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారని అయన పేర్కొన్నారు.



# ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడికి తీవ్ర గాయాలు

**మదనపల్లె - సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలో ఆదివారం ఉదయం ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. తంబళ్ల పల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలం, పిచ్చిల వాండ్లపల్లెకు చెందిన మాధవ మదనపల్లె సీటీఎం రోడ్డులోని టిట్ కో ఇళ్లల్లో కాపురం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆయన కొడుకు రెడ్డిగణేష్(16) సీటీఎం రోడ్డు, టిట్కో ఇళ్ల నుంచి బైకులో సొంతపనిపై టౌన్లోకి వస్తుండగా, తట్టివారిపల్లి చెరువు కట్టపై రెడ్డి గణేష్ కారును ఓవర్ టేక్ చేసే సమయంలో, ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు బైకు ను ఢీకొని బాలుని రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బాదితున్ని హుటా హుటిన జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘట నపై తాలూక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు...

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు సహకరించండి

**- మంత్రి సవితతో హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి**



**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** పులివెందుల నియో జకవర్గ సమస్యలపై ఇన్-ఛార్జ్ మంత్రి సవిత తో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పులివెందుల నియోజకవర్గ సమస్యలపై కృషి చేయాలని వారితో చర్చించారు. అమరావతి రాష్ట్ర బీసీ సంక్షమ, చేనేత జౌళి శాఖ మంత్రి, అలాగే కడప జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి సవితని ఆదివారం అమరావతి సచివాలయంలోని ఆమె క్యాంప్ కార్యాలయంలో నేతలు కలిశారు. తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, లింగాల మండల టీడీపీ నాయకులు పార్నపల్లె ధనుంజయ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను, పులివెందుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసు కెళ్లారు. జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రిగా పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రిగా పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

# కల్తి మాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు

**- పంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి, అమ్ ఆద్మీ పార్టీ**



**వేంపల్లి - సూర్య వాస్తవం :** వేంపల్లి పట్టణంలో మాంసం షాపులను అమద్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా గ్రామపంచాయతీ ఈ ఓ నాగభూషణ్ రెడ్డి ప్రతి ఒక్క మటన్ షాపులను క్షణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతి ఒక్క మాంసం షాపుల యజమానులు ఎటువంటి పరిస్థితుల్లోనూ తూచా తప్పకుండా ప్రజా ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి పౌష్టికరమైన పొటెన్లు మేకపోతులనే కోయాలని గొర్రెలను గాని మేకలను గాని కోసి ప్రజల డబ్బులను దోచుకోవాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకాడబోమని అటువంటి దుస్థితిని తెచ్చుకోకుండా మంచి మాంసం ప్రజలకు అమ్మి మీకు మీ షాపుకు మంచి గుర్తింపు తెచ్చుకోండి అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, వేంపల్లి గ్రామపంచాయతీ ఈ ఓ నాగభూషణ్ రెడ్డి మటన్ షాపుల యజమానులకు సూచనలుచేశారు. ప్రజలు కూడా తమ కష్టార్జితంతో వచ్చిన డబ్బులతో మాంసం కొనేందుకు వచ్చినప్పుడు తూచా తప్పకుండా గొర్రె లేక పొట్టేలుమాంసమా లేకపోతే మేకపోతూ మాంసమా లేక మేక మాంసంచూసి 600 రూపాయలు పొట్టేలు, మేకపోతు మాంసంఅయితే 800 రూపాయలుగా నిర్ణయించగా ప్రజలు విచారించి తమడబ్బులను కూడా వృధా కాకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రజలమీదకూడా ఉందన్న అంశం మర్చిపోవద్దు అన్ని తెపారు.మీ డబ్బు మీ ఆరోగ్యం మీద కనీస బాధ్యత భద్రత వహించాలని ఆమ్ఆద్మీ పార్టీ రహంతుల్లా ఈ ఓ నాగభూషణ్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో అప్ మండల సభ్యుడు ఎస్ ఎం డి గౌస్, అహ మద్, గ్రామపంచాయతీ సిబ్బంది, అల్లాప్రకాష్, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**మదనపల్లె - సూర్య వాస్తవం :** మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలోని ప్రజలకు ఆదివారం విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ చైతన్య పరచారు. ఈ కార్యక్రమం ట్రాన్స్ కో విజిలెన్స్ పోలీస్ దిలీప్ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం విద్యుత్ ప్రమాదాల పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలో చైతన్య పరచారు. రోజువారీ పనుల్లో నిమగ్న మయ్యే రైతులు, మహిళలు, చిన్నారులు, వాహనదారులు అజాగ్రత్త వల్ల విద్యుత్ షాక్‌కు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, చాలామంది శాశ్వత అంగవైకల్యానికి గురౌతున్నారని పేర్కొన్నారు. రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించు కుని చిన్నపిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

విద్యుత్ తీగల సమీపంలో గాలిపటాలు ఎగురవేయ కూడదన్నారు. చిన్నారులను విద్యుత్ పరికరాలు, ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ తీగలకు దూరంగా ఉంచాలన్నారు. ఒకవేళ గాలిపటం విద్యుత్ తీగలకు తగిలితే, వాటిని తొలగించే ప్రయత్నం అస్సలు చేయవద్దన్నారు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో ఏపీటీఎస్ విజిలెన్స్ పోలీసులు నిత్యం కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ ఈ భద్రతా నియ మాలను పాటించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని వారు కోరారు. ఏదైనా విద్యుత్ సమస్య లేదా ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులను లేదా హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ

**- నరెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి - సూర్య వాస్తవం :** ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని ఆదివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొన్ని కోట్ల మంది దృష్టి లోపంతో బాధపడుతున్నారని,వీరందరికీ లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవం అని అన్నారు. ఆరు చుక్కల బ్రెయిలీ లిపిని కనుగొని అంధుల జీవితాలలో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ అన్నారు. లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజు అయిన జనవరి 4వ తేదీని ఐక్యరాజ్యసమితి ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు.

నాలుగు సంవత్సరాల ప్రాయంలో పూర్తిగా చూపు కోల్పోయిన ప్పటికీ, కేవలం 43 సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ లూయిస్ బ్రెయిలీ ఆత్మవిశ్వాసంతో బ్రెయిలీ లిపిని కనుగొని అంధుల జీవితాలలో వెలుగులు నింపి కారణ జన్ముడు అయ్యాడు అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అను సరణీయం, మార్గదర్శకం స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బండారు వెంకటేశు, సుబ్బారెడ్డి వేమా రాజా, బద్రి రాఘవయ్య ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధి హామీ పథకంపై క్యాబినెట్ తీర్మానం చేయాలి**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టం వల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టమని తులసి రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ముందు ఉన్నట్లుగానే పునరుద్ధించాలని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం హర్ష నీయం. అదే మాదిరి ఆంధ్ర ప్రదేశ్ క్యాబినెట్ కూడా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

**ప్రజాభూమి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తులసి రెడ్డి**

ప్రజా భూమి తెలుగు దినపత్రిక 2026వ నూతన సంవ త్సర క్యాలెండర్‌ను ఆదివారం తులసి రెడ్డి ఆవిష్కరించారు.



# గాలి జనార్ధన్ రెడ్డిని కలిసిన.. రాష్ట్ర బేజీపీ ఉపాధ్యక్షులు కాపు



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** కర్ణాటక మాజీ మంత్రులు, ప్రస్తుత గంగావతి శాసనసభ్యులు గాలి జనార్దన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు గాలి జనార్దన్ రెడ్డి నివాసంలో కలిశారు. ఇటీవల బళ్లారిలో పరస్పర గొడవల వల్ల గాలి జనార్దన్ రెడ్డి నివాసానికి కర్ణాటక రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు, అశోక్, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు నారాయణ స్వామి, మాజీ బళ్లారి ఎంపీ పకీరప్ప, బళ్లారి జిల్లా అధ్యక్షులు అనిల్ నాయుడు.. బళ్లారి పట్టణంలోని గాలి జనార్దన్ రెడ్డి నివాసంలో కలిసి గాలి సోదరులను మర్యాద పూర్వకంగా వీరు కలిశారు.



## అన్ని ప్రాంతాలలో టిడిపి విజయమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు వెళ్దాం

**- భూపేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పేర్ల శేషారెడ్డి**



**వేముల - సూర్య వాస్తవం :** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జమ్మలమడుగు ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్ధసారధి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డిలు కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వేముల నుంచి భారీ కాన్వాయ్ తో వెళ్లి జమ్మలమడుగు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పేర్ల శేషారెడ్డి టిడిపి శ్రేణులు నాయకులు కలిసి గజమాల దృశ్యాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే అన్ని ప్రాంతాలలో పర్యటించి పార్టీ స్థితిగతులపై చర్చిస్తానని త్వరలోనే వేములకు కూడా వస్తానని అక్కడ పార్టీ పరిస్థితి ఎలా ఉందని శేషారెడ్డిని భూపేష్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించాలని అందుకు తగు ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్న భూపేష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పొగమంచు సమయాలలో జాగ్రత్తలు వహించాలి

## - ప్రజలకు వాహనదారులకు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సూచనలు





**పులివెందుల - సూర్య వాస్తవం :** శీతాకాలంలో దట్టమైన పొగ మంచు కారణంగా రహ దారులపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున ముఖ్యంగా పాదా చారులు, ద్విచక్రవాహనదారులు పులివెందుల బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, హైవేలు, ప్రధాన నగర రహదారులపై అధిక జాగ్రత్త అవసరమని సూచించారు. పాదచారులు పొగమంచు పడే సమయం లో రోడ్లపైకి రావద్దుబీ అవసరమైతే మాత్రమే బయటకి రావాలి. రోడ్లను దాటేటప్పుడు రెండు వైపులా చూసి జాగ్రత్తగా రోడ్డు దాటాలి. నల్లటి లేదా మసక బట్టలు ధరిస్తే డ్రైవర్లు మిమ్మల్ని గమనించలేరుబీ కాంతివంతమైన దుస్తులు ధరించండి. రోడ్లపై వేగంగా నడవద్దు, ప్రత్యేకంగా జంక్షన్లు, వంపు రోడ్ల దగ్గర జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పొగ మంచు పడే సమయం లో రోడ్ల పైకి రాకుండా ఉండడం అత్యంత సురక్షతం. ద్విచక్రవాహనదారులు పొగమంచులో వేగంగా వెళ్ళకండి నెమ్మది గా ముందుకు సాగాలి. హెడ్లైట్స్, ఫాగ్ లైట్లు, బెయిల్ లైట్లు పరిశుభ్రంగా ఉంచి సరిగ్గా ఆన్ చేయాలి. వాహనాల మధ్య కనీస సురక్షత దూరం పాటించాలి. బ్రేక్ ఒక్కసారిగా కాకుండా సాఫీగా 0 వాడాలి. టర్న్ లేదా లేన్ మార్పు ముందు ఇండికేటర్స్ ఆన్ చేయాలి. రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించండి, హెల్మెట్ వైజర్ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రెండు చేతులతో స్టీరింగ్ పట్టాలి: డ్రైవింగ్ సమయంలో మొబైల్ లేదా ఇతర దృష్టి మళ్లించే పనులు చేయవద్దు. వాహన రిఫ్లెక్టర్లు స్పష్టంగా ఉంచండి. టార్స్, రిఫ్లెక్టర్లు, అవసరమైన టూల్స్ ఎమర్జెన్సీ కిట్ సిద్ధంగా ఉంచండి. గ్రిప్ ఉన్న టైర్లు వాడండి. విండీల్డ్ పరిశుభ్రంగా ఉంచి డిఫాగర్, యాంటీ ఫాగ్ మోడ్ ఉపయోగించాలి. లేన్ మార్పులు చేయవద్దుబీ లేన్ మార్కింగ్లను గమనించాలి. టూ-వీలర్ వాహనదారులు ఉదయం వేగంగా వెళ్ళకూడదు. క్రూయిజ్ కంట్రోల్ వాడకండి. వాహనం ఆపినప్పుడు మాత్రమే హజార్డ్ లైట్లు ఆన్ చేయండి. డ్రెస్ మరియు హెల్మెట్ వైజర్ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రోడ్లలో అడ్డుకులు, వంపులు, జంక్షన్ల దగ్గర వేగాన్ని తగ్గించాలి. పొగమంచు ప్రభావిత ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీస్ సూచనలను పాటించండి. ఒకసారి వేగాన్ని నెమ్మదిగా పెంచాలి. లేదా తగ్గించండి. ఒక్కసారిగా వేగ నియంత్రలు మార్పులు చేయకండి. పెద్ద వాహనాలు రిఫైక్టివ్ స్టిక్కర్లు వేసుకోవాలి: హెడ్లైట్లు, టెయిల్ లైట్లు ఎప్పుడూ ఆన్లై ఉంచాలి. ఓఆర్ఆర్లై, హైవేల్లో పొగమంచు తీవ్రంగా ఉండే సమయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోండి. ఎమర్జెన్సీ సమయంలో ఎడమ వైపు లేని లో వాహనాన్ని ఆపండి: అకస్మాత్తుగా ఆపవద్దు. డ్రైవర్ తగిన విశ్రాంతి తీసుకోవాలి: అలసట ప్రతిస్పందన సమయాన్ని తగ్గిస్తుంది. గ్రామీణ రహదారులపై సంచరించే జంతువుల పై అప్రమత్తంగా ఉండండి అని పులివెందుల బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదు సూచనలు సలహాలు అందించారు.

# తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



**పులివెందుల - సూర్య వాస్తవం :** తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆదివారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివా సంలో టిఎన్‌యుఎస్ సభ్యులు రాంగోపాల్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వ కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టిఎన్‌యూ ఎస్. కీలకపాత్ర పోషించా లని, సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌యుఎస్ రాష్ట్ర సలహాదారు ఎన్. ఓబులేసు యాదవ్, జిల్లాఅధ్యక్షులు, రమణయ్య, జిల్లా అధ్యక్షులు పద్మభూషణ్, ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చి నాంకాలమ్మ తల్లి



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందల పట్టణం పార్న పల్లి రోడ్డు సమీపంలో నడి బొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ధనుర్మాస ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచా మృతాభి షేకం, సహస్రనా మార్చన, కుంకు మార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదా లను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ - 1ను పరిశీలించిన ఏఎస్‌డబ్ల్యూఓ

## - హాస్టల్ మరమ్మతులు చేసేందుకు కృషి చేస్తాం



**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణం నగిరిగుట్ట చిన్నన్న రూములు నడిబొడ్డులో ఉన్న పాతబడిన ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షమ బాలుర వసతిగృహం 1 ను ఏ ఎస్ డబ్ల్యూ ఓ రామాంజనేయులు, బీసీ హాస్టల్ వార్డెన్ మోహన్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణం నడిబొడ్డులో 500 సెంట్లలో ఉన్న ఈ హాస్టల్ ను రూపురేఖలు మార్చేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. పట్టణంలోని గాయత్రి కాలనీలో ఉన్న బీసీ హాస్టల్ కు నెలకు 20 వేల రూపాయలు అద్దె చెల్లించడం జరుగుతుందన్నారు . కానీ ఆ హాస్టల్ రేకులతో ఉండడంతో వర్షం వచ్చినప్పుడు నీరు కారుతు న్నాయని అందుకే ఈ హాస్టల్ను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. అద్దెకు తీసుకున్న హాస్టల్‌కు సంవత్సరానికి లక్షల్లో బాడుగలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ విష యాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, హాస్టల్ మరమ్మతులు చేసేందుకు కృషిచేసి దీని మనుగడలోకి తీసుకొస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. బీసీ హాస్టల్ పట్టణం బయట ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, విషపురుగులు లోపలికి వస్తున్నాయని గతంలో కూడా మా దృష్టికి రావడం జరిగిందన్నారు. అందుకే ఈ అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ హాస్టల్ పై ప్రత్యేక దృష్టి నాయకులు కూడా పెడితే బాగుంటుందని ఆయన అన్నారు.

# ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఓవేరియన్ సిస్ట్ శస్త్రచికిత్స విజయవంతం

**పామిడి- సూర్యవాస్తవం:** పామిడి ప్రభుత్వ వైద్యశాలలో అనంతపురం పట్టణంలోని మరువకుమ్మ కాలనీకి చెందిన ఉన్నె సులేమా 25 సంవత్సరాలు, మహిళ ట్యూబెక్టమీ శస్త్రచికిత్స కోసం పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వచ్చారు. వైద్య పరీక్షల సమయంలో ఆమెకు ఎడమ ఓవరీలో 7, 6 సెం.మీ పరిమాణంలో ఓవేరియన్ సిస్ట్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో శస్త్రచికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న ఆమెకు, ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉచితంగా వైద్య సేవలు అందించబడ్డాయి. పామిడి ప్రభుత్వా వైద్యశాలలో లోని వైద్యుల బృందం డాక్టర్ కమలాధర్, జనరల్ సర్జన్ మరియు అనస్తీషియా నిపుణులు డాక్టర్. వై. ఎస్. రాఘవేంద్ర రెడ్డి, హెడ్ నర్సు శివకుమారి సమన్వయంతో ఓవేరియన్ సిస్ట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో, అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా, సంతృప్తి కరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ శస్త్రచికిత్స కార్యక్రమాన్ని పర్యవేక్షంచిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. శివ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తు న్నామని అన్నారు ఇలాంటి శస్త్రచికిత్సలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. చికిత్స అందించినందుకు రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# 21న అంకాలమ్మ కుంటెమ్మ జాతర

## - గుంతకల్ ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**పామిడి- సూర్య వాస్తవం:** కొండూరు రోడ్డులో వెలిసిన అంకాలమ్మ కొంటెమ్మ జాతర ఈనెల 21వ తారీఖున జరగబోయే శ్రీ అంకాలమ్మ, శ్రీ కుంటెమ్మ వారి 16వ జాతర మహోత్సవానికి ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 23, 24వ తేదీలలో రాతిదూలం ఎద్దుల పోటీ నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే కి తెలిపారు అందుకుగాను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాతిదూలం ఎద్దుల పోటీలకు తమ వంతు విరాళంగా 50 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ అంకాలమ్మ, కుటుంబ దేవాలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ అమ్మవారికి వెండి శఠగోపురం బహూకరణ



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** కందిమల్లాయపల్లి గ్రామ వాస్తవ్యులు ఇటుకల ఓబులేసు కుమారుడు ఇటుకల వెంకటేశ్వర్లు (ప్రొద్దుటూరు హెల్త్ ఆఫీసర్)వారి ధర్మపత్ని నీలిమ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆజ్ఞ మేరకు నిప్పు తెప్పించిన శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి వెండి శఠగోపురం పోలేరమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించి మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి చేతికి ఆదివారం అందజేశారు. అలాగే శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళవారం శుక్రవారం ఆదివారం శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటుకల రవికుమార్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భర్త నరసింహ గౌడ్, శ్రీనివాసులు గౌడ్, మఠం సిబ్బంది నాగలింగాచారి, గురు ప్రసాద్, పవన్ పూజారి, మిధును తదితరులు ఉన్నారు.

# లూయీ బ్రయిలీ 217వ జయంతి



**పులివెందుల- సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ గీత మందిరం పక్కన ఉన్న శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం లో ముఖ్య అతిథిగా కె.మల్లికార్జున రెడ్డి హెడ్ కాని స్టేబుల్ లూయీ బ్రెయిలీ 217 జయంతి సందర్భంగా చిత్ర పటం పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. చూపు లేని వారికి దేవుడు మానవ రూపమున లూయీ అని తెలిపారు .చుక్కల లిపి ఎంతో మందికీ వెలుగు దీపం .కేకు కటింగ్ చేసి అంధుల కు పంచారు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంధులు ,వృద్దులుఆశ్రమం నిర్వహకులు అనిమేల రామ మోహన్ పాల్గొన్నారు.



# ఘనంగా భాగవత పఠనం ప్రారంభం

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో బుడ్డయ్య స్వామి ఆశ్రమంలో ఆదివారం మొదటి రోజ భక్తిశ్రద్ధలతో భాగవత పఠనం శ్రీ ఆదిశంఖా రాచ్యార్య భాగవత భక్త సమాజం నిర్వహణలో దాతల సహకారాలతో దిగ్విజయం గా సప్తహ పఠనం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర పుష్యమాస బహుళపక్ష తదియ 06.01.2026వ తేది మంగళవారం నుండి బహుళపక్ష నవమి 12.01.2026 వ తేది సోమవారం వరకు శ్రీ బమ్మెర పోతనామాత్య విరచి తమగు c శ్రీ మదాంధ్ర భాగవతంc నుండి 7 ప్రధాన ఘట్టాలతో కూడిన ప్రవచనాలు పండిత శ్రేష్టులచే సాయంత్రం 5గంటల నుండి 6.30 గంటల వరకు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో భగవత్ భక్తులు, సాహితీ అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమం జయ ప్రదం చేయగలరని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగవత సప్త నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ ఎం.పెంచలయ్యకు పదవీ విరమణ

## - పార్టీలకు అతీతంగా ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నాయకులు
## - సన్మాన సభలో భారీగా పాల్గొన్న డాక్టర్ పెంచలయ్య అభిమానులు



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** కడప రిమ్స్ సిఎస్ఆర్ఎమ్ఓగా పనిచేస్తూ గత నెల 31వ తేదీన పదవీ విరమణ చేసిన డాక్టర్ ఎం పెంచలయ్యను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తోపాటు పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని కె కె కళ్యాణ సధన్ లో డాక్టర్ ఎం పెంచలయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి డా. పెంచలయ్య దంపతులకు శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఎం పెంచలయ్య వైద్య ఆరోగ్యశాఖలో డిఎం అండ్ హెచ్ఓ, సిఎస్ఆర్ఎమ్ఓతో పాటు పలు బాధ్యతలు నిర్వహించారన్నారు. నిబద్ధతతో పనిచేసి,ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించి వారి మన్ననలను అందుకున్నారని ఆయన సేవలను కొనియా డారు. ఆయన శేష జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పసల గంగా ప్రసాద్, గాలి రాజేష్ నాయుడు,కె గోపాల్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ చదలవాడ కుమార్ పలువురు నాయకులు డాక్టర్ ఎం పెంచలయ్య దంపతులకు శాలవాలు కప్పి, సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

## --ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు



**రాయచోటి - సూర్య వాస్తవం:** ఎన్నికలకు ముందు రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగిస్తానని, ఇతరుల మాటలు నమ్మొద్దని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు మదనపల్లె ను జిల్లా కేంద్రం చేసి రాయచోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారని కాంగ్రెస్,ముస్లిం లీగ్, బి.ఎస్.పి పార్టీల శ్రేణులు అమీర్ భాష, షేక్ షపాబుల్ భాషా, యుగంధర్, మన్సూర్ అలీ ఖాన్ లు అన్నారు. ఆదివారం సుండుపల్లె రోడ్డు వైపు ఉన్న క్రాంతి కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబుని రాయచోటి ప్రజలు జీవితంలో మరిచి పోరని వారు చెప్పారు.చంద్రబాబు గారు.. మదనపల్లి జిల్లా కేంద్రం చేస్తానని మీ అబ్బాయి మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చడానికి, రాయచోటి ప్రజలకు మీరు ఇచ్చిన హామీ మరిచి, రాయచోటి కేంద్రంగా ఏర్పడిన జిల్లాను ముక్కలు చేసి నామరూపాలు లేకుండా చీకటి జీవో తెచ్చి మాకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుండి మదనపల్లికి తరలించడం వెనుక చిదంబర రహస్యం ఏమిటో.. ఆ రహస్యం వెనక ఏ సామాజిక వర్గం దాగి ఉందో చెప్పాలన్నారు. జిల్లాకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకున్నప్పుడు నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను, ప్రజా సంఘాల నాయకులను సంప్రదించకుండా జిల్లా కేంద్రం మార్చడం రాజ్యాంగ విరుద్ధంగా చంద్రబాబు వ్యవహరించారని వారు ఆరోపించారు.రాజంపేట కు చెందిన సుండుపల్లె వీరబల్లి ప్రజలు కడప జిల్లా కేంద్రానికి రాయచోటి మీదుగా పోవాల్సి ఉంటుంది. రాయచోటి ప్రజలు దగ్గరనున్న కడప ను కాదని కర్ణాటక బార్డర్ లో ఉన్న మదనపల్లె కు పోవాల్సి ఉంటుంది మాకు మదనపల్లి వద్దన్నారు. చంద్ర బాబు రాయ చోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. మదనపల్లె ను వేరే జిల్లా చేయండి. అలాగే చక్రా పేట, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి, నంబర్ పూలు కుంట, గాలివీడు, రాయచోటి, పెద్దమండెం, చిన్నమండెం, సంబేపల్లి, సుండుపల్లి, గుర్రంకొండ, కలకడ, కె.వి. పల్లె మండలాలు కలుపుకొని రాయచోటిని ఒక ప్రత్యేక జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించక పోతే.. జిల్లా కేంద్రం రాయచోటి మదనపల్లి కు తరలి వెళ్లడానికి సహకరించిన చంద్రబాబు, ఆయన కు సహకరించిన నేతలు చరిత్రహీనులుగా చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. న్యాయ పోరాటం చేయడం కాంగ్రెస్, ముస్లింలిగ్, బహుజన సమాజ్ పార్టీల కు కొత్త ఏమీ కాదు. కనీస వసతులు లేని ఒక నియోజకవర్గం చోడవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు అన్ని వసతులు ఉన్న రాయచోటి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాయచోటి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయకపోతే న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆయా పార్టీ నేతలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.




# రాజముద్రతో రైతుల భూములకు చట్టబద్ధ భరోసా

- భూ హక్కుల గందరగోళానికి చెక్
- రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు
- ప్రభుత్వ ముద్రతో రైతుకు ధైర్యం





**పెళ్లకూరు - సూర్య వాస్తవం :** రాష్ట్రంలో రైతుల భూ హక్కులకు స్పష్టత, చట్టబద్ధ భరోసా కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర చిహ్నం 'రాజముద్ర'తో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తూ, భూ యాజమాన్య హక్కులపై ఉన్న అనిశ్చితికి తెరదించింది. గత ప్రభుత్వ హయాంలో తప్పులతడకగా నిర్వహించిన రీఉసర్వే, భూమి పత్రాలపై వ్యక్తిగత ప్రచారానికి సంబంధించిన అంశాల కారణంగా రైతులు తీవ్ర అభద్రతాభావానికి లోనయ్యారని పలువురు పేర్కొన్నారు. తమ భూములు తమకే ఉంటాయో లేదో అన్న సందేహంతో రైతులు ఆందోళనకు గురయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ పరిస్థితిని సరిదిద్దుతూ, రైతుల హక్కులకు గౌరవం కల్పించాలన్న లక్ష్యంతో దొరవారిసత్రం మండలం మానేరి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం సాక్షిగా సుమారు 185 మంది రైతులకు నూతన పట్టా దారు పాసుపుస్తకాలను సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ స్వయంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన ఈ పాసుపుస్తకాలు రైతులకు పూర్తి ధైర్యం, భద్రతను కల్పిస్తాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతుల భూ హక్కులను పునరుద్ధరిస్తున్నాం. రైతుల కళ్లలో కనిపిస్తున్న నమ్మకమే మన ప్రభుత్వానికి అసలైన బలం" అని పేర్కొన్నారు. రైతు పక్షపాత విధానాలతో భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, భవిష్యత్తులో కూడా రైతుల సంక్షమానికి ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే విజయశ్రీ స్పష్టం చేశారు.

# ఎస్వీ విద్యా దాన ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం



**కదిరి - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలంకు చెందిన అంకాలమ్మ గుడి ట్రస్ట్ ఛైర్మన్ టి.పీతంబరాచారి ఎస్ వి విద్యా దాన ట్రస్ట్ కు ఆదివారం 10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తిరుపతి వ్యక్తిగత కార్యదర్శి వై రాఘవేంద్ర ఆచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్నిహితులు టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఛాంబర్‌లో రూ.10 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో రోడ్డు భద్రతకు పెద్దపీట

## - జిల్లాలోని కాసేపల్లి టోల్‌ప్లాజా వద్ద ప్రత్యేక డ్రైవ్

**పామిడి- సూర్యవాస్తవం :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. జాతీయ రహదారి-44 లోని కాసేపల్లి టోల్‌ప్లాజా వద్ద రోడ్ సేఫ్టీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పెద్దవడగూరు ఎస్సై ఆంజనేయులు, గుంతకల్లు ఎంవిఐల ఆధ్వర్యంలో హెల్మెట్ ధరింపుపై అవగాహన చేపట్టారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో భాగంగా... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహనదారులపై ఈ-చలాన్లు విధించారు. రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడడమే ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రధాన లక్ష్యం. రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.

# 7న మానవత సమావేశం

## - వేంపల్లె శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఈనెల 7వ తేదిన మానవత మాసాంతర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈ సమావేశానికి మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. మాన వత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, పురోగతిపై చర్చించనున్నారు. అలాగే చక్రాయ పేట మండలం శాఖను ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో బాడి ఫ్రీజర్‌ని వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు మానవత కుటుంబ సభ్యులు తప్పనిసరి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటలకు మాసాంతర సమావేశం ప్రారంభం అవుతుందన్నారు.



# ఘనంగా ఎంపీజే సభ్యత్వ నమోదు

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** పట్టణంలోని శ్రీనివాస్ నగర్‌లో ఉన్న ఎంపీజే ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం సభ్యత్వ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం భాష మరియు ఎంపీజే రాయలసీమ ఇన్చార్జ్ ఎండి అయూబ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది ఎంపీజే నూతన సభ్యత్వం తీసుకోవడం జరిగింది. వారిని ఎంపీజే కండువా వేసి స్వాగతించడం జరిగింది. ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరిన వారు సమాజ సేవ చేస్తూ ప్రజల హక్కులను కాపాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఇన్చార్జ్ జాకిర్ ఉమ్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ అమిర్ భాష, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, ఎస్పీ ముక్తియర్, శేఖర్, షఫీ అహ్మద్, పుల్లారెడ్డి, రవి, సుబ్బారెడ్డి, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య సేవా సమితి అధ్యక్షుడిగా పసుపులేటి వెంకటేశులు

## - నూతన కార్యవర్గ సేవా సమితి ఎన్నిక..



**రాయదుర్గం- సూర్య వాస్తవం :** ఆదివారం నాడు తాయి శేఖర్ తోట నందు సూర్య సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పసుపులేటి వెంకటేశులు, ఉపాధ్యక్షుడిగా ఉబేదుల్లా, సెక్రటరీ బి సా శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ, సత్యనారాయణ, ట్రెజరర్‌గా బిఎన్ నరసింహ, గౌరవాధ్యక్షులుగా తాయి రాజశేఖర్ ,మేకల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డే నాడు ఆగస్టు 15 నాడు మరియు ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, జ.మల్లికార్జున, డాక్టర్ షబ్బీర్ పామిడి తిప్పే స్వామి, రాయల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మురళి, గోల్డ్ ఇస్మాయిల్, పాల శ్రీనివాసులు చిదానంద, అనిల్, మల్ల రెడ్డిని సార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ



**గుడుపల్లి - సూర్య వాస్తవం :** కుప్పం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలం ఓఎన్ కొత్తూరు పంచాయతీ గ్రామంలో జరిగిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్, కాణిపాకం ఆలయ బోర్డు సభ్యులు డాక్టర్ బివి నరేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వాన్ని మరింత బలపరుస్తూ అభివృద్ధి, సంక్షమమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఓఎన్ కొత్తూరు జనసైనికులు ప్రభు, హంసగిరి, నంజుండప్ప, రాజు, మురుగప్ప, మోహన్, ఎన్టీఆర్, ప్రకాష్, జ్యోతి ప్రకాష్, అరుణ్, వేలు, హరీశ్ వి.రాము, నందీష్, గిరి,లకు కూటమి నాయకులు మరియు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి ప్రజలకు చేరువగా ఉండే కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుండ్ల సాగరం అమీర్, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళ అభివృద్ధికి కృషిచేసిన ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు

## - రాయదుర్గంలో ఎస్ హెచ్ జి లకు రూ.1.52కోట్ల చెక్ అందచేసిన ఎమ్మెల్యే కాలువ



**రాయదుర్గం -సూర్య వాస్తవం:** రాష్ట్రంలో మహిళా సాధికారిక తకు కట్టుబడ్డ ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్ర బాబేనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయ దుర్గం పట్టణంలోనీ లక్ష్మ బజార్లో వెలుగు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మా డబ్బులు మా లెక్కలు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు రూ..1.52 కోట్ల మెగా చెక్ పంపిణి కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ... మహిళలకు సొంత అభిప్రాయాలు, తెలివి తేటలు, అవకాశాలు ఉంటాయని వారు అద్భుతాలను చేయ గలరని గుర్తించి వారికి చంద్రబాబే అవకాశాలు కల్పించార న్నారు. మహిళమణులను స్వయం సమృద్ధి దిశగా నడిపించా లన్న ఉద్దేశంతోనే మహిళా స్వయం సహాయక (డ్వాక్రా) సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. తర్వాతనే మహిళలలో ఆర్థిక విప్లవానికి నాంది పలికినట్టు అయిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని ఎస్ హెచ్ జి లకు ఏడాదిలో సుమారు రూ.200 కోట్ల ఆర్థిక సాయం అందింద న్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళామణులు సద్వినియోగపరచుకుంటూ కుటుంబ ఆర్థిక పరిస్థితికి దోహదపడుతున్నారు. స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరుకుంటున్నానన్నారు. పురుషుల కంటే ఎక్కువ ఎదగాలని ఆశిస్తున్నానన్నారు. ప్రతి మహిళ తనకు ప్రభుత్వం నుండి ఎంత డబ్బు వచ్చింది..? ఎంత డబ్బు ఖర్చయింది..? ఇంకా ఎంత మిగిలింది అన్నది యాప్ ద్వారా మీ సొంత మొబైల్ లో యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. అందుబాటులోకొచిన సాంకేతికత ద్వారా వీలైనంత వరకు ఎక్కడికక్కడ అవినీతికి అడ్డుకట్ట వేయటానికి ప్రభుత్వం ప్రయత్ని స్తుందన్నారు.



ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్లు బళ్లారి జ్యోతి, కురుబ ప్రశాంతి, బండి భారతి,బుదురు తిప్పేస్వమి, ఎల్లప్ప, ఆటో వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రుణాలు మంజూరు చేయాలి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, మంజూరు చేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రుణాలు మంజూరు చేయాలని మాల మహానాడు జి.చెన్నయ్య వర్గం, కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ కోరారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమాత్రం మంజూరు చేయలేదని, కనీసం కూటమి ప్రభుత్వమైన, పేద బడుగు బలహీన అనగారిన వర్గాలకు చేయూత నివ్వాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు, అందరూ కలిసి ఓట్లు వేస్తేనే ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, అణగారిన వర్గాలకు తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ మైనార్టీ కార్పొరేషన్, నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ఏడు సంవత్సరాలుగా వెనుకబడి, కార్పొ రేషన్ నిధులు మంజూరు కాలేదని, ఏ ప్రభుత్వమైనా అణగారిన, వర్గాలను అనగ తొక్కుతూ వస్తున్నారు తప్ప, రాష్ట్రం లోని దళిత ప్రజలకు ఏ రకంగా ప్రయోజనం లేదని, కనీసం కూటమి ప్రభుత్వ మైన, మంజూరు చేసి దళితుల పక్షపాతి అనిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షులు, బేరీ అహరోన్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు, జేష్ఠది మధు బాబు, ప్రొద్దుటూరు పట్టణ యూత్ ప్రెసిడెంట్, జాస్వర్, ప్రొద్దుటూరు గౌరవ అధ్యక్షులు, జేష్ఠది సన్న తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామంలో వికసిత్ భారత్ జి రామ్ జి నిధులతో 31 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జనసేన నాయకుడు మంచి శివ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ లక్ష్మనారాయణ రెడ్డి, మండ్ల మల్లిఖార్జున, దండు శీను, మాజీ ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, చుండూరు వెంకట సుబ్బయ్య, రఘురాం, గంగిరెడ్డి, మధు, దస్తగిరి, ప్రసాద్, పాలకొండరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజేష్, రమేష్,రామచంద్రా రెడ్డి, యల్లారెడ్డి, సాయి, ఉదయ్, మురలీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ధిక్కరిస్తే...! పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

## వైకాపా నేతలకు ఎమ్మెల్యే కాలవ ఘాటు హెచ్చరిక

**రాయదుర్గం- సూర్య వాస్తవం:** ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించిన నిర్దాక్షణ్యంగా వ్యవహరిస్తామని వైసీపీ నేతలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రంగా హెచ్చరించారు. బొమ్మనహళ్ మండల ఎంపీపీ ఎన్నిక విషయంలో తనపై వైసిపి మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవింద్ రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తిప్పి కొట్టారు. రాయదుర్గం పట్టణంలో ఆదివారం ఆయన మీడియా వారితో మాట్లాడుతూ...బొమ్మనహళ్ మండల ఎంపీపీ రాజీనామా చేయడం వల్ల కొత్త ఎంపీపీ ఎన్నిక అనివార్యమైందన్నారు. ఎమ్మెల్యేగా సమావేశంలో పాల్గొనే అవకాశం తనుకు ఉన్నా బొమ్మనహళ్ మండలానికి వెళ్లలేదనీ వివరించారు. ఐతే మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి తనతో పాటు కనేకల్లు మండలానికి చెందిన గరుడచేడు రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి తదితర 50మందిని వెంటేసుకువెల్లి అధికారులను బెదిరించారన్నారు. వైసిపి వారు గొడవ చేస్తున్నారని తెలిసిన కొందరు స్థానిక టిడిపి వారు అక్కడికి వెళ్లారన్నారు. వారిని కూడా వైకాపా వారు అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ఆరు నెలల్లో



ముగియనున్న ఎంపీపీ గడువు విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. అలాగే ఇదివరలో జరిగిన కనేకల్లు ఎంపీపీ విషయంలోనూ తాను కల్పించుకోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకోవడానికి రేయింబవళ్లు కష్టపడుతున్నానన్నారు. ప్రభుత్వం నుంచి వివిధ మార్గాల్లో నిధులు సమకూర్చుకొనే ప్రయత్నంలో దృష్టి పెట్టానన్నారు. తనపై అపారమైన నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుంటే అనవసర విషయాల్లో తనను తప్పు పట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మీకు నిజంగా ఏదైనా అన్యాయం జరిగి ఉంటే సంబంధిత పోలీసు అధికారులకు తగిన వివరాలతో ఫిర్యాదు చేయవచ్చున్నారు. చట్ట బద్ధంగా వారు అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. అంతే తప్ప..! అనవసరమైన విషయాలలో తనను బాధ్యుడిని చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేయడం విరమించుకోవాల న్నారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వమని, చట్టప్రకారం వ్యవహ రించిన వారిని గౌరవిస్తామన్నారు. అలా కాకుండా చట్టాన్ని ధిక్కరించే ప్రయత్నం చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఎంపీపీ ఎన్నికల్లో ఎవరైనా తోకజాడిస్తే మాత్రం నిర్ధాక్షణంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే కాలవ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ కురుబ హను మంతు, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్లు బళ్లారి జ్యోతి, కురుబ ప్రశాంతి, బండి భారతి, టశీకశాల హనుమంతు, బుదురు తిప్పేస్వమి,ఎల్లప్ప, ఆటో వెంకటేశులు, పోరాళ్ల ధనర్జున, తదితరులు పాల్గొన్నారు.

# బధిరులలో మరింత ఆత్మవిశ్వాసం కల్పించాలి

## - న్యాయవాది జింక విజయలక్ష్మి





**వేంపల్లె - సూర్య వాస్తవం :** బధిరులలో మరింత ఆత్మవిశ్వాసం కల్పించేందుకు కృషి చేయాలని న్యాయవాది జింక విజయలక్ష్మ అన్నారు. ఆదివారం జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంలోనీ మున్సిపల్ గ్రౌండ్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపు కున్నారు. అలాగే బధిరుల మహిళలకు ముగ్గుల పోటిలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శివచంద్రా రెడ్డి భోజన సౌకర్యాన్ని అందించినట్లు వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రం ఐఇఆర్టీ యశోద వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ అధ్యక్షుడు కిషోర్, మహిళా అధ్యక్షురాలు ధరణి కుమారి, నాగమణి, ఇర్ఫాన్, నారాయణ రెడ్డి, సంతోష్, షాకీర్, భరత్ కుమార్ రెడ్డి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజీపై గ్రామస్తులకు అవగాహన



**గాండ్లపెంట - సూర్య వాస్తవం :** మండలంలోని మల్లె మీద పల్లి పంచాయతీలో జిలాన్ ఇంటిలో గ్యాస్ లీకేజీ జరిగింది. ఈ విషయంపై కదిరి అగ్నిమాపక కేంద్రానికి బాధితులు ఫోన్ చేయడంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం అధికారి మహబూబ్ సుభాని గ్యాస్ లీకేజీ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవలా నాయక్, ఉత్తమ రెడ్డి, హరినాథరావు, సివి విజయభాస్కర్, అహమ్మద్ షా, శాస, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన తహశీల్దార్ బాబురావు

**గాండ్లపెంట - సూర్య వాస్తవం :** మండల పరిధిలోని మలమీదపల్లి గ్రామంలో ఆదివారం జిలాని అనే వ్యక్తి ఇంటిలో వంట గ్యాస్ వెలిగిస్తుండగా గ్యాస్ లీకేజీ జరిగింది. ఈ విషయంపై తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో గ్రామానికి వచ్చి బాధితులను పరామర్శించి, నష్టాన్ని అంచనా వేసి రూ.3 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఈ సందర్భంగా బాధితులు తహసిల్దార్ బాబురావు కు నష్టం గురించి వివరించారు. తహసిల్దార్ మాట్లాడుతూ నష్టం జరిగిన విషయాన్ని పై అధికారులకు నివేదిక పంపిస్తాం అన్నట్లు తెలియజేశారు. అనంతరం బాధితుల కుటుంబానికి తహసిల్దార్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కొండయ్య, వీఆర్ఏ వెంకటేష్, మల్లికార్జున రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )